# కబ్జాలగిరి వెంకటగిరి

వెంకటగిరి పట్టణంలో రోజు రోజుకూ భూకబ్జాలు ఎక్కువై పోయాయి. మున్సిపాల్టీ స్థాయికి ఎదిగిన తర్వాత స్థలాలకు ఎక్కడలేని విలువ పెరగడంతో పాటుగా భూ ఆక్రమణలు ఎక్కువ య్యాయి. ఖాళీ స్థలం కనిపిస్తే రాత్రికి రాత్రే ఆక్రమిస్తున్నారు. వీటిపై ఎలాంటి ఇబ్బందులు రాకుండా వుండేందుకు రాజకీయ పలుకుబడికి తోడుగా, రెవెన్యూ సిబ్బంది సహకారాన్ని కబ్జాదా రులు తీసుకొని పేట్రేగి పోతున్నారు. ఆక్రమణలను అడ్డుకోవాల్సిన రెవెన్యూ సిబ్బంది భూబకాసురులు విదిలించే చిల్లర డబ్బులకు కక్కుర్తిపడి చూసీ చూడనట్లు వుంటుండడంతో భూ ఆక్ర మణలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. వెంకటగిరి పట్టణం నడిబొ డ్డున ఉపాధ్యాయనగర్, వీవర్స్‌కాలనీతో పాటు రోడ్డు పక్కన వుండే విలువైన స్థలాలన్నీ ఆక్రమణలకు గురౌతున్నాయి. ఉపాధ్యాయనగర్‌లో ఇరవై ఐదు సంవత్సరాల క్రితం ఉపాధ్యాయ కోఆప రేటివ్ సొసైటీ పేరున 380 ప్లాట్లు వేశారు. వీటిలో కొన్ని ప్లాట్లలో నిర్మా ణాలు జరిగాయి. మిగతా ప్లాట్లలో ఇర వైకి పైగా ప్లాట్లు ఆక్రమించేశారు. రాత్రికి రాత్రే పూరిపాకలు ఆ స్థలాల్లో వెలిశాయి. ఈ ఆక్రమణలపై ఫిర్యాదు అందుకొన్న డివిజనల్ కోఆపరేటివ్ అధికారి ఎం.హనుమాన్ నాయక్ వెంక టగిరి వచ్చి ఆక్రమణలను పరిశీలించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనితో పాటు పట్టణంలో టెక్స్‌టైల్ పార్కు కోసం కేటాయించిన యాభై ఎకరాల భూమి కూడా ఆక్రమణల పాలైంది. ఈ విషయమై చేనేత శాఖ ఎడి జగజ్జీవన్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరి గింది. మరికొందరు రోడ్డుప్రక్కన వుండే స్థలాలు ఆక్రమించుకొని పట్టాల కోసం కలెక్టర్‌కు అర్జీ పెట్టుకోవడంతో, గూడూరు సబ్ కలెక్టర్ ఆక్రమించిన

> రాజకీయ పలుకుబడికి తోడు రెవెన్యూ ఉద్యోగుల సహకారంతో భూబకాసురులు పేట్రేగి పోతున్నారు.

స్థలాలను పరిశీలించి వెళ్లారు. ఇటీవల వెంకటగిరిలో పర్యటించిన మంత్రి రాజ్యలక్ష్మమ్మ ప్రభుత్వ భూములు ఆక్ర మణకు గురికాకుండా చూడమని చెప్పినా మంత్రి మాటలు రెవెన్యూ, మునిసిపల్ అధికారులు చెవికెక్కించు కోక పోవడం గమనార్హం.

### వెంకటగిరిలో ట్రాఫిక్ ఇబ్బందులు

వెంకటగిరి మున్సిపాలిటీలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు ఎక్కువవు తోంది. ముఖ్యంగా మార్కెట్ సెంటర్‌లో ట్రాఫిక్ పరిస్థితి అస్తవ్యస్తంగా తయా రయ్యింది. యాభై వేల జనాభా గల వెంకటగిరిలో ఒకే ఒక మార్కెట్ వుంది. ఇక్కడే కూరగాయలు, మాంసం అమ్ము తున్నారు. మార్కెట్ అసౌకర్యాల నడుమ వుండడంతో మార్కెట్‌కు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. వెంక టగిరి మున్సిపాల్టీకి సంవత్సరానికి మూడు లక్షల యాభై వేల రూపాయల రాబడి వస్తుంది. ఇంత ఆదాయం వస్తున్నా మార్కెట్‌లో తాగునీటి సౌక ర్యం, మరుగుదొడ్లు లేవు. పారిశుధ్య చర్యలు నామమాత్రంగా వుండడంతో మార్కెట్‌కు వచ్చే కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్‌లో వున్న ఆంజనేయస్వామి గుడి వీధిలోనే రోడ్ల పైకి అంగళ్లు వచ్చి వున్నాయి. ట్రాన్స్‌పోర్టు కార్యాలయం ఈ ప్రాంతం లోనే వుండటం రద్దీగా వుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. కూరగాయలు, మాంసం వ్యర్థాలు రోడ్ల పైనే విసిరి వేస్తుండడంతో పారిశుధ్యం లోపించి దుర్గంధం వెదజల్లుతోంది. మార్కెట్‌లోని రేకుల షెడ్లలోనే అమ్మ కాలు జరపాల్సి వున్నా కూరగాయలు, మాంసాన్ని బయటే రోడ్లపైనే అమ్మకాలు జరుపుతుండడంతో ట్రాఫిక్ సమస్య ఎదురౌతున్నది. మున్సిపాల్టీ అధికారులు సక్రమంగా వ్యాపారులకు కేటాయించిన స్థలంలోనే అమ్మకాలు సాగేలా చూడాల్సి వున్నా ఆ దిశగా ఎలాంటి చర్యలు చేప ట్టక పోవడంతో వెంకటగిరి ప్రజలు

కొరవ 14వ పేజీలో

# రైతు చైతన్య యాత్రలు ఫ్లాప్!

రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ఏర్పాటు చేసిన రైతు చైతన్య యాత్రలు జిల్లాలో పేలవంగా జరిగాయి. పండిం చిన పంటకు గిట్టు బాటు ధరలేక, నాణ్య మైన విత్తనాలు అందక రైతులు అల్లాడు తుంటే రైతు చైతన్య యాత్రల పేరుతో పాత పథకాలకే కొత్త పేర్లు తగిలించి ప్రపంచ బ్యాంకు ఆదే శాలకు అనుగు ణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు జరుపుతోంది. సాగునీ టికి నీటిమోటార్లు, నీటి తీరువాను రెండు వందల నుంచి ఆరు వందలకు పెంచాలన్న యోచన, విత్తనాల సమస్య రైతులను కుంగదీస్తున్నాయి. రైతు ఆత్మ హత్యల నివారణకు చేపట్టిన చర్యలు నామ మాత్రమే. ఈ పరిస్థితుల్లో ప్రభు త్వం చేపట్టిన రైతుచైతన్య యాత్రలు రైతుల్లో ఏ మాత్రం ఉత్తేజాన్ని కల్గించే విగా లేకపోవడంతో రైతులు లేని చైతన్య యాత్రలుగా మారుతున్నాయి. కేవలం అధికారులు ఈ చైతన్య యాత్రల్లో పాల్గొంటున్నారు తప్ప రైతులు కనప డటం లేదు. రైతుల ప్రభుత్వమని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విశ్వసించే స్థితిలో రైతులు లేకపోవడంతో చైతన్య యాత్రలు పేలవంగా మారాయి. ఇందు కూరుపేట, తోటపల్లిగూడూరు మండ లాల్లో రైతు చైతన్య యాత్రలకు రైతు లను తీసుకొని వచ్చేందుకు అధికారులు నానాపాట్లు పడ్డారు. దండోరా వేయించి పిలిపించినా ముప్పయ్ మంది రైతులు మాత్రమే హాజరయ్యారు.

> ఆర్భాటంగా చేపట్టిన రైతు చైతన్య యాత్రలు జిల్లాలో అట్టర్‌ఫ్లాప్ అయ్యాయి.

ప్రచారం వుండి అధికారుల బలవం తంగా పిలిపిస్తే ముప్పయ్ మంది రైతులు, లేదంటే ముగ్గురు రైతులతో రైతు చైతన్య యాత్రలు జరిగినవడం నిజం.

### బ్యాంకులకు అవినీతి జబ్బు

కాసులకు కక్కుర్తి పడిన ఎంతటి వారినైనా, ఎలాంటి సంస్థలైనా అవినీతి జాడ్యం పట్టుకొంటుందనేందుకు నిద ర్శనం బ్యాంకింగ్ సేవలు. బ్యాంకింగ్‌తో పాటు రైతు సేవా కార్యక్రమాలు చేపట్టి వారిలో స్ఫూర్తి కలిగిస్తామని చెప్పి ఆంధ్ర ప్రగతి బ్యాంకు చేస్తున్న పనుల్లో నిధులు పక్కదోవ పడుతున్నాయి. కాలు వలు, చెరువుల్లో పేరుకు పోయిన తూటాకును ఒక్క రోజులో కూలీలతో తూతూ మంత్రంగా తీయిస్తూ వేలాది రూపాయలు డ్రా చేస్తున్నారు. జిల్లా లోని 20 ఆంధ్ర ప్రగతి బ్యాంకు శాఖల పరిధిలో ఇలాంటి పనులు చేపట్టగా అన్నిచోట్ల నిధులు దుర్వినియోగం అయ్యాయి. ఆంధ్ర ప్రగతి గ్రామీణ

కొరవ 14వ పేజీలో



ఎంసెట్ 2007

# ఇంజినీరింగ్... మెడికల్... ఫలితాలలో
# విజయపథం మళ్లీ పునరావృతమైంది
# అన్నింటా 'నారాయణ' అగ్రగామిగా నిలిచింది

## ENGINEERING

- STATE 3rd RANK — D. PRAVEEN KUMAR, H.T. No. 1531171 — 156/160 MARKS
- STATE 5th RANK — SHRADDHA MEHTA, H.T. No. 1532509 — 155/160 MARKS
- STATE 6th RANK — Y. RAGHAVENDER, H.T. No. 1549239 — 155/160 MARKS
- STATE 7th RANK — V. PRASANNA, H.T. No. 1705412 — 155/160 MARKS

## MEDICAL

- STATE 1st MARK — 160/160 — STATE 3rd RANK — SAI KUMAR, H.T. No. 4810177
- STATE 20th RANK — BHARGAVA RAM, H.T. No. 4601281
- STATE 36th RANK — SANTHOSH REDDY, H.T. No. 4524451
- STATE 36th RANK — SANTHOSH KUMAR, H.T. No. 4532030
- STATE 40th RANK — G SAI ROHIT, H.T. No. 4521321
- STATE 63rd RANK — SANDEEP KUMAR REDDY, H.T. No. 4523133
- STATE 63rd RANK — LAKSHMI PRASANNA, H.T. No. 5306382
- STATE 91st RANK — AGARWAL, H.T. No. 4528058
- STATE 97th RANK — MITHUN CHAKRAVARTHY, H.T. No. 4511222
- STATE 97th RANK — MANOJ KUMAR, H.T. No. 4304001

ఇంజినీరింగ్‌లో నారాయణ విద్యార్థులు సాధించిన మొత్తం ర్యాంకులు **31,327** పైగా

| ENGINEERING Ranks Analysis | |
|---|---|
| Below 10 | 04 |
| Below 100 | 43 |
| Below 1000 | 337 |
| Below 2000 | 635 |
| Below 5000 | 1448 |
| Below 10000 | 2888 |

| MEDICAL Ranks Analysis | |
|---|---|
| Below 10 | 01 |
| Below 100 | 10 |
| Below 500 | 61 |
| Below 1000 | 147 |
| Below 1200 | 177 |

## నెల్లూరు బ్రాంచి నుండి నారాయణ విద్యార్థులు సాధించిన ర్యాంకులు

### ENGINEERING

- STATE 14th RANK — T. VINOD KUMAR, H.T. No. 2312494
- STATE 27th RANK — K. PADMANABHAN, H.T. No. 2316204
- STATE 39th RANK — P. VINOD KUMAR, H.T. No. 2324338
- STATE 79th RANK — D. SRIHARSHA, H.T. No. 2311289

### MEDICAL

- STATE 63rd RANK — LAKSHMI PRASANNA, H.T. No. 5306382
- STATE 97th RANK — MANOJ KUMAR, H.T. No. 5304001
- STATE 217th RANK — G. LEELAVATHI, H.T. No. 5302369
- STATE 217th RANK — S. JAWAHAR, H.T. No. 5307034
- STATE 377th RANK — N. JAYARAMAIAH, H.T. No. 5302448
- STATE 381st RANK — M. VIVEK KUMAR, H.T. No. 5301324
- STATE 421st RANK — G. SRIDHAR, H.T. No. 5302405
- STATE 705th RANK — D. SRIKANTH REDDY, H.T. No. 5307460
- STATE 715th RANK — S.G. SUSHMA, H.T. No. 5307216
- STATE 807th RANK — K. VENNELA, H.T. No. 5307332
- STATE 813th RANK — K. SPANDANA, H.T. No. 5303271
- STATE 915th RANK — S. JILANI BASHA, H.T. No. 5303359

Along with Jr. Inter

**NARAYANA's Innovative & Special Programme for 2007**

For **IIT** 500 x 3 x 2 — CLOCK HOURS PROGRAMME

For **AIEEE** 750 x 3 x 2 — CLOCK HOURS PROGRAMME

ఈ ప్రోగ్రామ్‌లు పోటీపరీక్షలలో టాప్‌ర్యాంక్ లక్ష్యంగాగల మెరిట్ విద్యార్థులకు!

**LONGTERM PROGRAM FOR EAMCET & AIEEE - 2008**
**MEDICAL & ENGINEERING**
**CLASSES COMMENCE FROM 11-06-07 AT ALL OUR BRANCHES IN A.P.**







ఎంసెట్ & ఎఐఇఇఇ - 2008
మెడికల్ & ఇంజినీరింగ్
**లాంగ్‌టర్మ్ ప్రోగ్రామ్**
క్లాసులు ప్రారంభం
**11-6-2007**

## NARAYANA LAUNCHES - NIIMS

ఎంసెట్ 2007 మెడికల్‌లో 160కి 160 మార్కులు సాధించిన స్ఫూర్తితో జూనియర్ ఇంటర్‌లో చేరగోరు విద్యార్థులకు ఈ సం॥ నుండే ఈ Special Programme

NIIMS (Narayana Intensive Intermediate Medical Studies)

మా అన్ని నారాయణ బ్రాంచ్‌లయందు ప్రారంభించుచున్నాము.

NIIMS ప్రత్యేకతలు : Conceptual Approach తో

1) బోటనీ, జువాలజీలలో నిష్ణాతులైన అధ్యాపకులతో Interactive Education

2) 10 లోపు మరియు 100 లోపు ర్యాంకులు సాధించే లక్ష్యంతో ఫిజిక్స్‌పై ప్రత్యేక శ్రద్ధ

3) ఎంసెట్‌తో పాటు అన్ని జాతీయ మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలకు ప్రణాళిక

THE NARAYANA GROUP

# నారాయణ
## విద్యాసంస్థలు - నెల్లూరు

## మహానాడు

మొదటి పేజీ తరువాయి

సాగాయి ఆయన వ్యాఖ్యలు. కానీ... ఏం మారారు... ఎందుకు మారారో అన్నది ఆయనకే తెలియాలి. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా ఆయన ఇవే మాటలు చెప్పారు. పార్టీకి సంబంధించినంత వరకు గ్రూపు తగాదాలు, ముఠా తగాదాలు ఎక్కువయ్యాయని వాటిని ఉపేక్షించేది లేదని... యువతకు పార్టీలో పెద్ద పీట వేయాలని కొద్ది మంది నాయకులు సూచించారు. వీటికి స్పష్టమైన అర్థం మాత్రం ఎవ్వరూ చెప్పలేదు. అసలు పార్టీ ఎలా వుంది... ఏయే జిల్లాల్లో బలంగా వుంది... ఎక్కడ బలహీనంగా వుంది... అందుకు కారణం ఏమిటి... రానున్న రెండేళ్లలో పార్టీని బలోపేతం చేయాలంటే... ఎలాంటి ప్రజా ఉద్యమాలు చేపట్టాలి... ఈ విషయాలపై లోతైన చర్చ జరిగిన దాఖలా లేదు. తాను మారాను అంటే... చంద్రబాబులో ఏం మార్పు వచ్చింది అని ప్రజలు సహజంగానే గుచ్చిగుచ్చి చూస్తారు. తొమ్మిదేళ్ల తన పాలనలో తాను అనుసరించిన విధానాలు తప్పని చంద్రబాబు అంగీకరిస్తున్నాడా? ఇకపై మళ్లీ అధికారంలోకి వస్తే అలాంటి విధానాలు అనుసరించరా? మరి మార్పు అంటే ఏమిటి? నిజానికి చంద్రబాబు నాయుడు ఏ విషయం స్పష్టంగా చెప్పరు. దేనికీ కమిట్ కాకపోవడమే చంద్రబాబు నైజం. ప్రత్యామ్నాయ ఆర్థిక విధానం అంటారు. దానిపైన కూడా స్పష్టమైన ప్రకటన ఏదీ చంద్రబాబు నాయుడు చేయరు. ఇప్పుడే ఏ విషయం పైనైనా స్పష్టంగా చెబితే... రేపు అదే తమ మెడకు చుట్టుకుంటుందేమోనన్న భయం చంద్రబాబును దేనికీ కమిట్ కానివ్వడు. మొత్తం మీద ఆరు కోట్ల ఖర్చుతో మూడు రోజులు సాగిన రజతోత్సవ మహానాడు ఈ రాష్ట్ర ప్రజలకు ఒక స్పష్టమైన ప్రత్యామ్నాయ ఆలోచన ఇవ్వలేక పోయిందన్నది మాత్రం నిజం.

**LAND FOR SALE**

150 acres of land situated 20kms from Nellore with Eucaliptus Plantation is available for immediate sale. Canal work is in progress. Cost of one acre is Rs.3.50 lakhs. Not negotiable.

Contact : 9490142189

Email: chilukoti@rediffmail.com



మా అభివృద్ధికి మార్గదర్శి
మానవతా విలువులు గలిగిన మహోన్నత వ్యక్తి
**కీ॥శే॥ బొల్లినేని రమణయ్య గారు.**

ఆ మహనీయుని
**16వ వర్ధంతి** సందర్భంగా
హృదయపూర్వకంగా స్మరించుకుంటూ
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

బి.శీనయ్య & కంపెని ప్రాజెక్ట్స్ లిమి టెడ్, హైదరాబాద్
బి.శీనయ్య పవర్‌ప్రాజెక్ట్స్ లిమిటెడ్, మాముదూరు
బి.శీనయ్య & కంపెని క్యాస్టింగ్స్ లిమిటెడ్, మాముదూరు
కృష్ణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) హైదరాబాద్
బొల్లినేని క్రిష్ణయ్య చారిటబుల్ ట్రస్ట్, హైదరాబాద్
బొల్లినేని సూపర్ స్పెషాలిటి హాస్పిటల్, నెల్లూరు
బొల్లినేని హార్ట్‌కేర్ సెంటర్, రాజమండ్రి
బొల్లినేని డయాగ్నోస్టిక్ సెంటర్, కడప
బొల్లినేని డయాగ్నొస్టిక్ & సి.టి. స్కాన్ సెంటర్, కావలి

| కుమారులు | కోడళ్ళు | మనుమలు - | మనుమరాళ్ళు |
| --- | --- | --- | --- |
| **బొల్లినేని క్రిష్ణయ్య** ,ME., ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే | **సుజాత** | | ఐశ్వర్య |
| **బొల్లినేని శీనయ్య** ,MSc.,Ag. | **యమున** | సంటీప్ - హారిక | డా॥హారిణి- డా॥అశోక్ |
| **డా॥బొల్లినేని భాస్కరరావు** ,M.S.,DNB. CT Surgeon | **రాజశ్రీ** | అభినయ్, అద్విక్ | మేఘ వందిత |

| కుమార్తెలు | అల్లుళ్ళు | మనుమలు | మనుమరాళ్ళు |
| --- | --- | --- | --- |
| **తాళ్లూరు లలితమ్మ** | **పెంచలనాయుడు** | గిరి - శివమాల<br>శశాంక్,రోహన్ (మునిమనుమలు) | |
| **చప్పిడి పద్మమ్మ** | **డా॥జనార్థననాయుడు.** | సురేష్-పద్మజ<br>శ్రీసంహిత,శ్రీరిషి (మునిమనుమలు) | రాయ జ్యోతి-బాలాజి<br>అవినాష్,శౌర్య (మునిమనుమలు) |

# ఉత్తరక్రియలు



**శ్రీ ఆల్తూరు కోటారెడ్డి గారు**
అన్నారెడ్డిపాళెం, సంగం మండలం
మరణం : 28.05.2007

**ఆయనలోని దార్శనికత, తిరుగులేని స్ఫూర్తి,
చెక్కు చెదరని విలువలే ఆయనను
ఓ మహోన్నత వ్యక్తిగా తీర్చిదిద్దాయి.**

ఎందరికో చేయూతగా.. సహాయకారిగా.. సమయోచిత సలహాలనందించి ఎన్నో జీవితాలలో వెలుగు నింపిన మహనీయులు

**శ్రీ ఆల్తూరు కోటారెడ్డి గారు**

తేది 28.05.2007 సోమవారం నాడు స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య : **ఆల్తూరు సుగుణమ్మ**

| కుమారుడు | - | కోడలు |
| --- | --- | --- |
| **ఆల్తూరు సురేంద్రరెడ్డి** | - | **అరుణ** |

| కుమార్తెలు | - | అల్లుళ్ళు |
| --- | --- | --- |
| **గణేశం విజయమ్మ** | - | **దయాకర్‌రెడ్డి** |
| **పులగం భవాని** | - | **కృష్ణారెడ్డి** |

మనుమళ్ళు - **సందీప్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, సుమన్‌రెడ్డి,**
మనుమరాళ్ళు - **శిల్పారెడ్డి, సన్నిత, సుకృత**

**ఉత్తరక్రియలు** 6.06.2007 బుధవారం నిలుపు
7.06.2007 గురువారం పెద్దకర్మ
సంగం మండలం, అన్నారెడ్డిపాళెంలోని మా స్వగృహమునందు జరుగును.
కావున తెలియజేయడమైనది. ఫోన్: 08622 - 273585

# రైతు చైతన్య సదస్సుకు విచ్చేస్తున్న రైతు బాంధవునికి సుస్వాగతం!



ఇందిరమ్మ రాజ్యం సాక్షాత్కరింపజేయడంలో భాగంగా ప్రజాపథం, పల్లెబాట, నగరబాట కార్యక్రమాలు చేపట్టిన
అభ్యుదయ స్వాప్నికులు మీరు. జలయజ్ఞం, రైతుబంధు పథకాలతో రైతుల మోముల్లో చిరునవ్వులు.
ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు, ఇందిర క్రాంతి పథకాలతో గ్రామీణుల కలల సాకారం.
రాజీవ్ గృహకల్ప, రాజీవ్ యువశక్తి, పావలావడ్డీకే రుణాలు,
ఆరోగ్య శ్రీ పథకాలతో గ్రామీణ, పట్టణ, నగర ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించిన
నవయుగ వైతాళికులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు

## డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు

నెల్లూరులో జరుగుతున్న రైతు చైతన్య సదస్సుకు విచ్చేస్తున్న సందర్భంలో
స్వాగత సుమాంజలి!!



### గత 3 సం॥లుగా సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు

| వరుస సంఖ్య | ప్రభుత్వ శాఖ | మంజూరైన పనులు | అంచనా మొత్తం | వరుస సంఖ్య | ప్రభుత్వ శాఖ | మంజూరైన పనులు | అంచనా మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | గ్రామీణ నీటి సరఫరా | 612 | 5,79,78,200 | 7. | డి.ఎఫ్.ఓ (టెరిటోరియల్) | 7 | 34,55,523 |
| 2. | పంచాయతీరాజ్ | 1235 | 16,81,15,910 | 8. | రోడ్లు, భవనములు | 32 | 44,98,85,892 |
| 3. | ఇరిగేషన్ | 293 | 1,70,01,875 | 9. | మునిసిపల్ కార్పొరేషన్,నెల్లూరు | 2 | 10,34,000 |
| 4. | డిపెప్ | 116 | 1,81,37,500 | 10. | ఎపిఎస్ఐడిసి | 1 | 5,00,000 |
| 5. | సాంఘిక సంక్షేమం | 5 | 63,60,000 | 11. | సి.పి.డబ్ల్యు.ఎస్.స్కీమ్ | 3 | 18,50,00,000 |
| 6. | డి.ఎఫ్.ఓ. (సోషల్ ఫారెస్ట్) | 16 | 14,64,400 | | మొత్తం | 2,322 | 90,89,33,310 |

**సర్వేపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు**

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.